@netifocusnews @focustv
https://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం


# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: ఎం. తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం, 25 జనవరి 2024 | పేజీలు - 4



# హామీల అమలుకు.. సిద్ధం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు ఆరు గ్యారెంటీల అమలుపైనా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే మూసేసిన పాఠశాలలను తెవాలని సిఎం రేవంత్ ఆదేశించారు., ఇందుకోసం మెగా డీఎస్సీ నిర్వహించాలని కూడా ఆదేశించారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరిస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది.

2లో

– నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి24

## మెగా డీఎస్సీ నిర్వహణ కోసం కసరత్తు

## పార్లమెంట్ ఎన్నికల్లోపే నోటిఫికేషన్



# వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ

## మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, యాదాద్రి భువనగిరి,జనవరి24: వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్ట్‌లను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.



# మేం పార్టీ మారడం లేదు

- సమస్యలపై చర్చకు సీఎం రేవంత్‌తో భేటీ
- ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వెల్లడి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి24: తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. మంగళవారం సీఎంను కలిసి నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరినట్లు స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు మంగళవారం సాయంత్రం సీఎంను ఆయన నివాసంలో కలిశారు. ఒకేసారి నలుగురు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు రేవంత్ ను కలవడంపై ఆసక్తి నెలకొంది.

2లో..



# బీఆర్ఎస్‌లో.. ఆధిపత్య పోరు

## మెదక్ సీటు కోసం కవిత పట్టు

- అంతర్గత కుమ్ములాటల్లో
- కేసీఆర్ కుటుంబం
- హరీష్ ప్రోద్బలంతోనే సీఎంతో ఎమ్మెల్యేల భేటీ
- బిజెపి నేత రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట,జనవరి 24: మెదక్ ఎంపీ సీటుకోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నా యని బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మెదక్ నుంచి పోటీకి ఎమ్మెల్సీ కవిత పట్టుబడుతోందని అందుకే హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు పంపించింది కూడా హరీష్ రావేనని అన్నారు. మెదక్ జిల్లాలో గెలుస్తామన్న భరోసాతోనే కవిత పట్టుదలతో ఉందని, దీనిని హరీష్ రావు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు హరీష్ రావుకు తెలియకుండానే సీఎంను కలిశారా అని రఘునందన్ ప్రశ్నించారు. వాళ్ళతో బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు త్వరలో మొత్తం కాంగ్రెస్ లో చేరుతారని.. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ జీరో అవుతుందని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా బీఆర్ఎస్ పార్టీ నేతలకు జ్ఞానం రాలేదన్నారు. పార్టీ మీద పెత్తనం కోసం ఒకరిపై ఒకరు ఆధిపత్య పోరు జరుపుతున్నారని విమర్శించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని కలవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాము పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. నియోజక అభివృద్ధి కోసం సీఎంను, మంత్రులను కలవటం తమ బాధ్యతని తెలిపారు. తాము పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని అందుకే వివరణ ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం

మిగతా2లో

# బీఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు

(మొదటిపేజీ తరువాయి..)

ఉందని.. లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మెదక్ ఎంపీ సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆ నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న వార్త సంచలనాన్ని రేపుతోంది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పందిస్తూ.. బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖర్మ సిద్ధాంతం ఇప్పుడు బీఆర్ఎస్‌కు అనుభవంలోకి వస్తోందని.. ఎవరు చేసుకున్నది వారికే తిరిగి వస్తుందన డానికి ఆ నలుగురు ఎమ్మెల్యేలు సీఎంను కలవడమే నిదర్శనమన్నారు. భూమి గుండ్రంగా ఉంటదని.. మనమేం చేస్తే అదే తిరిగి వస్తుందంటే ఇదే అని చెప్పుకొచ్చారు. మెజారిటీ ఉన్నా కూడా అప్పుడు బీఆర్ఎస్ చేసిన పని ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు. పార్టీలను చీల్చడానికి, ఎమ్మెల్యేలను చేర్చుకో వడానికి బీఆర్ఎస్‌కు ఏడేండ్లు పడితే... కాంగ్రెస్‌కు ఏడు నెలలు కూడా పట్టడం లేదన్నారు. హరిశ్‌రావు ప్రోద్భలం లేకుండా వీరు వెళ్తారా అని బీజేపీ నేత ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో బావ బామ్మర్ధులకు పడటం లేదన్నారు. కవిత మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వార్తలు రావడంతో జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు అలెర్ట్ అవుతున్నారన్నారు. హరీష్‌రావు ప్రోద్భలం లేకుండా వారంతా సీఎంను కలిసే అవకాశం లేదన్నారు. ప్రజలు తిరస్కరించిన తరువాత కూడా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రావడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పెద్ద జీరో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రోటోకాల్ అంటే ఏమిటో తమకు నిన్నటి వరకు గుర్తు లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ దుష్ట సంప్రదాయం తెచ్చింది బీఆర్ఎస్ అని విరుచుకుపడ్డారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అది మూసీ, బంగాళాఖాతంలో వేసినట్లే అని అన్నారు. 2009 లో కేసీఆర్ అధ్యక్ష పీఠం గుంజుకోవడానికి జరిగిన కొట్లాట మళ్ళీ ఇప్పుడు ఆ పార్టీలో జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం మొన్నటి ఎన్నికలతో ముగిసిందన్నారు. అధికారం కోల్పోయినా ఇంకా తాము అధికార పార్టీ అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటనడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అయితే ఇక ఎన్నికల అవసరం ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీకి ఈసారి రాష్ట్రంలో 16 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు 12 సీట్లు అనడం భ్రమ అని.. 90 సీట్లతో అధికారంలో ఉన్నప్పుడే ఆ పార్టీకి సింగిల్ డిజిట్ వచ్చిందన్నారు. ఇప్పుడు ఆ పార్టీని గల్లీలో కాంగ్రెస్ రానియదని.. ఢిల్లీలో బీజేపీ రానియదని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ

**నేటి ఫోకస్ న్యూస్, యాదాద్రి భువనగిరి,జనవరి24:** వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్ట్‌లను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు ఐదు ఆరు నెలల్లో తీహార్ జైల్లో ఉంటారని అన్నారు. కేటీఆర్ కారు సర్వీసింగ్‌కి పోయిందని అంటున్నారని కారు సర్వీసింగ్ కు కాదు ఫిట్ నెస్ అయిపోయి స్క్రాప్ కింద షెడ్డుకు పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసుతో మాట్లాడుతున్నారని అన్నారు.గందమల్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గనికి వచ్చిన మొదటిసారి 100 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

## మేం పార్టీ మారడం లేదు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి24:** తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. మంగళవారం సీఎంను కలిసి నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరినట్లు స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు మంగళవారం సాయంత్రం సీఎంను ఆయన నివాసంలో కలిశారు. ఒకేసారి నలుగురు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు రేవంత్ ను కలవడంపై ఆసక్తి నెలకొంది. వారు పార్టీ మారుతున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీనిపై తెలంగాణ భవన్ లో బుధవారం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టత ఇచ్చారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని.. కేసీఆర్ వెంటే ఉంటామని చెప్పారు. ప్రొటోకాల్ కోసం, తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసమే సీఎం రేవంత్‌ని కలిసినట్టు వివరణ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడిగా మీడియా సమావేశంలో వెల్లడించారు. తమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంతో పూర్తి విశ్వాసంతో పని చేయడానికి సిద్దంగా ఉన్నామని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ గడ్డ అని, ఆ నమ్మకంతోనే 10 స్థానాల్లో 7 చోట్ల బీఆర్ఎస్‌ను గెలిపించారని ఆమె అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఆమె అన్నారు. రాజకీయ దురుద్దేశంతో కొంతమంది ప్రచారం చేస్తున్నారని ఆమె ఖండించారు. మా పార్టీ నాయకత్వానికి మా మీద ఎలాంటి అపనమ్మకం లేదు. కానీ గందరగోళం సృష్టించాలనే ప్రయత్నంతో ఈ ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధిష్ఠానానికి నలుగురు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వబోతున్నారని వార్తలు వస్తున్నాయి. అలాంటిదేమీ లేదు. ఎవరికీ వివరణ ఇవ్వడంలేదు. మాపై పార్టీకి నమ్మకం. మాకు కూడా పార్టీపై నమ్మకం, గౌరవం ఉన్నాయని సునీతా లక్ష్మా రెడ్డి తెలిపారు. ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నాను. ఎవరికీ వివరణ ఇవ్వడానికి రాలేదు. ప్రజల్లో ఒక గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మా నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఎలాంటి గందరగోళానికి గురికావొద్దు. దురుద్దేశంతో లేనిపోని మాటలు చెప్తున్నారు. అప్రతిష్ఠపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. సీఎం గారితో నిన్న ప్రోటోకాల్, మాకు ఎస్కార్ట్, పైలెటింగ్ ఇవ్వడంలేదని చెప్పాం. అదేవిధంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎంతో మాట్లాడాం అని సునీతా లక్ష్మారెడ్డి వివరించారు. 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని, తామే చేర్చుకోవడానికి సిద్ధంగా లేమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించిన నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారుతున్నారంటూ పార్టీ వర్గాల్లో ప్రచారం జోరుగా సాగిన విషయం తెలిసిందే.

## ఇండియా కూటమిలో లుకలుకలు

- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**నేటి ఫోకస్ న్యూస్, కోల్‌కతా,జనవరి24:** పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం కాంగ్రెస్ వెంపర్లాడదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# హామీల అమలుకు సిద్ధం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి24:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు ఆరు గ్యారెంటీల అమలుపైనా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే మూసేసిన పాఠశాలలను తెవాలని సిఎం రేవంత్ ఆదేశించారు., ఇందుకోసం మెగా డిఎస్సీ నిర్వహించాలని కూడా ఆదేశించారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరిస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరంతా 2021లోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్‌మెంట్ వయసును మూడేళ్లు పెంచిన నేపథ్యంలో ఇప్పటి వరకు పనిచేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి పదవీ విరమణలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండటంతో పాఠశాల విద్యాశాఖ ఆయా గణాంకాలను సేకరించింది. గతేడాది ఆగస్టులో 5,089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఖాళీల సంఖ్యను పెంచి 'మెగా డీఎస్సీ' చేపట్టాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పాత నోటిఫికేషన్‌కు సుమారు మరో 5 వేల ఖాళీలను కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు దాదాపు 1,500 స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే పనిచేస్తున్న వారికి పదోన్నతులు తదితర వాటిపై ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉంది. మొత్తానికి ముఖ్యమంత్రి వద్ద మరోసారి చర్చించి తుది ఆమోదం పొందాల్సి ఉందని.. తాము అంతా సిద్ధం చేసి ఉంచామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అత్యధికంగా హైదరాబాద్‌లో 370 మంది టీచర్లు రిటైర్ కానున్నారు. మేడ్చల్‌లో-260, ఖమ్మం-240, రంగారెడ్డి 210, సంగారెడ్డి-200, నిజామాబాద్‌లో-190 మంది ఉన్నారు. అతి తక్కువగా నారాయణపేటలో 40 మంది రిటైర్ కానున్నారు. రాష్ట్రంలో మొత్తం మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1.22 లక్షలు కాగా... ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. అంటే పనిచేస్తున్న వారిలో ఈ సంవత్సరం 3.7 శాతం మంది రిటైర్ కానునున్నారు. మార్చి నెలాఖరులో 360 మంది పదవీ విరమణ చేయనుండగా.. జూన్‌లో అత్యధికంగా 700 మంది విశ్రాంత ఉపాధ్యాయులుగా మారనున్నారు. పదవీ విరమణ చేయనున్న మొత్తం ఉపాధ్యాయుల్లో 80 శాతానికిపైగా పురుషులే ఉన్నారు. ఇప్పుడు రిటైర్ అవుతున్నవారంతా 30 సంవత్సరాల కిత్రం నియమితులైనవారే ఉన్నారు.

# పర్మినెంట్ ఓటర్ కార్డుకు అడుగుపడాలి

- ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి
- ఎన్నికల సంస్కరణలపై ఈసీ దృష్టి సారించాలి



**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి24:** ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఓటరు దినోత్సవాన ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ సంస్కరణలపైనా చర్చించాలి. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలొ రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకులు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్నయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దుతారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగు తోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.

# త్వరలోనే యూనివర్సిటీలకు కొత్త వీసీలు

- అధ్యాపక పోస్టులపైనా కసరత్తు
- నియామాకాలపై ప్రభుత్వం దృష్టి



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి24:** తెలంగాణలోని యూనివర్సిటీలకు కొత్త ఉపకులపతులు, ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం దృష్టి సిరించింది. వీలైనతంత త్వరగా వీటిని నింపాలని చూస్తోంది. నిరుద్యోగ విద్యావంతులు కూడా పోస్లుల భర్తీపై ఆశగా ఉన్నారు. ఈ క్రమంలో విసిల నియామకానికి మార్గం సుగమమైంది. నియామకాలకు సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి జనవరి 23న సంతకం చేశారని సమాచారం. ఈ ఫైల్ విద్యాశాఖకు చేరడంతో.. ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఆసక్తి, సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తులను సెర్చ్ కమిటీ పరిశీలనకు పంపిస్తారు. ఈ సెర్చ్ కమిటీ ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లను ఎంపికచేసి ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గవర్నర్‌కు పంపిస్తుంది. గవర్నర్ ఆమోదించిన తర్వాత.. వీసీల నియామకాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడుతాయి. మే నెలాఖరునాటికి ఈ పక్రియంతా పూర్తిచేసి.. పాత వీసీలు వైదొలగగానే కొత్త వీసీలు బాధ్యతలు చేపట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ూష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, జేఎన్టీయూ యూనివర్సిటీ, జేఎన్ఎఫ్ఏయూ వర్సిటీల వీసీల పదవీ కాలం ఈ ఏడాది మే నెలతో ముగియనుంది. ఇక జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి పదవి కాలం ముగియగా, ప్రస్తుతం ఇన్‌చార్జ్ వీసీ కొసాగుతున్నారు. ఇక హార్టికల్చర్, వెటర్నరీ వర్సిటీ వీసీల కాలపరిమితి జనవరితో ముగియ నుంది. బాసర ఆర్జీయూకేటీకి ఇన్‌చార్జీ వీసీ కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ రవీందర్ గుప్తా గతేడాది జూన్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన సంగతి తెలిసిందే. ఈ కారణంగా ఆయనను పదవి నుంచి తప్పించారు. దీంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఇన్‌చార్జీ వీసీగా వ్యవహరిస్తున్నారు. అటవీ విశ్వవిద్యాలయం, మహిళా వర్సిటీ(కోఠి)లు ఇటీవలే ఏర్పడటంతో వీటికి కొత్తగా వీసీలను నియమించాల్సి ఉంది. అయితే ఈ రెండింటికి సెర్చ్ కమిటీతో నిమిత్తం లేకుండానే వీసీలను నియమించే వెసులుబాటు ఉన్నది.వీసీల ఎంపిక పక్రియను సెర్చ్ కమిటీలు చేపడుతాయి. యూజీసీ నిబంధనల ప్రకారం ఒక్కో వర్సిటీకి ముగ్గురితో సెర్చ్ కమిటీ ఏర్పడుతుంది. వీటిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీచేస్తుంది. ప్రభుత్వ నామిని, యూజీసీ చైర్మన్ నామిని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) నామినీలతో ఈ సెర్చ్ కమిటీ ఏర్పడుతుంది. ఈ కమిటీ సమావేశమై అందరి బయోడేటాలను పరిశీలించి, ముగ్గురు పేర్లను వీసీగా నియమించేందుకు సూచిస్తారు. కనీసం ప్రొఫెసర్ 10 సంవత్సరాలుగా పనిచేసి ఉండాలి. లేదా పరిశోధన, అకడమిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పదేండ్ల అనుభవం కలిగి ఉండాలి. వీసీని మూడేండ్ల కాల పరిమితికి నియమిస్తారు. కాల పరిమితి ముగియగానే వైదొలగాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని 15 విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి తలపెట్టిన 'ది తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు'ను కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసంహరించుకోనుంది. పాత పద్ధతిలోనే వర్సిటీ రిక్రూట్‌మెంట్లు నిర్వహించాలని నిర్ణయించింది. ఏ యూనివర్సిటీ పరిధిలోని పోస్టులను ఆయా వర్సిటీలే నోటిఫికేషన్లు జారీచేసి, భర్తీచేస్తాయి. ఆయా పోస్టుల భర్తీకి ఎలాంటి స్క్రీనింగ్ టెస్ట్ ఉండదు. సర్టిఫికెట్ల పరిశీలన, ఇంటర్వ్యూ విధానంలో నియామకాలను పూర్తిచేస్తారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లు ఉపసంహ రణకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. దీంతో ఈ బిల్లు ఉపసంహరణకు రాజ్‌భవన్‌తో సీఎంవో, విద్యాశాఖ వర్గాలు సంప్రదింపులు జరుపుతున్నాయి.

నేటి ఫోకస్ న్యూస్
3
గురువారం 25 జనవరి 2024

## గిరిజన సంక్షేమ శాఖ పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణ సాధించే విధంగా కృషి చేయాలి



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 24**
అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ ఏ టి డి ఓ కార్యాలయం ఆవరణంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీఎంఓ డి తిరుపతయ్య అధ్యక్షతన జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణ సాధించే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులను వారి మేధాశక్తిని బట్టి ఏ బి సి డి వర్గాలుగా గ్రూపులు చేసి ప్రతి గ్రూపుకు ఇద్దరూ ఉపాధ్యాయులకు నియమించి వారు చదివే విధంగా కృషి చేయాలని సూచించారు అదేవిధంగా ఈనెల 22వ తారీఖున బంజారా భవన్ లో జరిగిన గిరిజన శాఖ ఉన్నంత అధికారుల సమావేశంలో గిరిజన శాఖలో చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా 100 100% ఉత్తీర్తరణ సాధించాలని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి సూచించారని తెలియజేశారు. అదేవిధంగా కొన్ని పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేరు కావున దానిని సమన్వయం చేసి పనిచేయాలని సూచించడం జరిగినది. మరియు విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉంటున్నారో వారిని గుర్తించి ఆ సబ్జెక్టు చెందిన ఉపాధ్యాయులు వారిని దత్తత తీసుకొని వారు చదివే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. మరియు పదో తరగతి విద్యార్థుల కోసం ఇచ్చిన ప్రణాళిక ప్రకారము వారు ఎంత చేసినామో దానిని ప్రధానోపాధ్యాయులు పై అధికారులకు రిపోర్టు ఇవ్వాలని చెప్పడం జరిగినది. మరియు 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించే ప్రణాళికను నల్లబోడు పై ఉంచాలని తెలియజేయడం జరిగినది. మరియు అదే విధంగా ప్రతి స్కూల్లో రాత్రిపూట రోజుకు ఒక సబ్జెక్టు వారీగా నైట్ డ్యూటీ కేటాయించి కేటాయించిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా డ్యూటీలోనే ఉండే విధంగా ఉండాలని తెలియజేశారు పై అధికారులు ఏ సమయంలో అయినా పాఠశాలను సందర్శించవలసి ఉంటాయని అప్పుడు ఎవరు డ్యూటీలో ఉంటే వారిని బాధ్యత వహించాలని తెలియజేశారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకమైన మెనూను వారి తరగతి గదిలో విద్యార్థులకు తెలిసే విధంగా ఉంచి వారికి తప్పనిసరిగా ప్రత్యేక మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించడం జరిగినది. మరియు ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ వారి సొంత ఒక్కొక్క చెట్టును నాటి వారి పూర్వీకుల పేర్లను దానిపై బోడు పెట్టుకోగలరని దాని ద్వారా పాఠశాల ఆవరణంలో పచ్చదనం ఏర్పడుతుందని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో గజిటెడ్ హెడ్ మాస్టర్ ఉమాదేవి, ప్రధానోపాధ్యాయులు కే చంద్రశేఖర్, ఏం లింగస్వామి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన కార్మిక శాఖలో నమోదు అయిన పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 24:**




బుధవారం రోజున తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ (ఎపిపిసీ) ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ లో నమోదు అయిన కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్ మరియు రెస్యూమ్ ప్రిపరేషన్ పై మహబూబాబాద్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓ.రమేష్ కాలేజి ప్రిన్సిపాల్ డి. రాజు హాజరైనారు.. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ అధికారి మాట్లాడుతూ.. యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్,తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్స్ లను యాప్ ద్వారా ఆన్లైన్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పిస్తుందన్నారు.కాలేజీ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ.. ఏపీపీసీ(ఆంధ్రప్రదేశ్ ప్రొడక్విటీ కౌన్సిల్) తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ శిక్షణ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశలు మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం 180 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసీ ప్రోజెక్ట్ ఇన్చార్జి డి.ప్రకాష్, ప్రోజెక్ట్ లీడ్స్ దాసరి రాజేంద్ర, మండవ వంశీకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అనూస్ స్కూల్ చిన్నారి సహస్ర రెడ్డి రెండువేల నగదు గోల్డ్ మెడల్‌కు ఎంపిక

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 25:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ స్కూల్ లో 2వ తరగతి చదువుతున్న జి. సహస్ర రెడ్డి ఇంటర్నేషనల్ పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 2000 నగదుతో పాటు గోల్డ్ మెడల్ సాధించింది. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు ఇంగ్లీష్, సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల్లో చిన్న పిల్లలకు నిర్వహించే పోటీ పరీక్షలలో ఆమె మ్యాథమెటిక్స్ లో 40 మార్కులకు గాను 39 మార్కులు సాధించి 1000 నగదు పురస్కారంతోపాటు అంతర్జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు పొంది సిల్వర్ మెడల్ సాధించింది. అలాగే సైన్స్ లో 40 మార్కులకు గాను 33 మార్కులు సాధించి అంతర్జాతీయ స్థాయిలో 50 రీజినల్ స్థాయిలో 47 వ ర్యాంకు జోనల్ స్థాయిలో 37 వ ర్యాంకు పాఠశాల స్థాయిలో 4వ ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్ కు ఎంపికైంది. అలాగే ఇంగ్లీష్ పోటీ పరీక్షలో 40 మార్కులకు గాను 39 మార్కులు సాధించి అంతర్జాతీయ స్థాయిలో నాలుగవ ర్యాంకు రీజినల్ స్థాయిలో నాలుగవ ర్యాంకు జోనల్ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి 1000 నగదు పురస్కారంతోపాటు జోనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయ బృందం చిన్నారి సహస్ర రెడ్డిని అభినందించారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగదు పురస్కారంతో పాటు గోల్డ్ సిల్వర్ మెడల్స్ ఇవ్వనున్నట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## మిషన్ భగీరథ ప్లాంట్ పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 24:** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో మిషన్ భగీరథ ప్లాంట్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ తో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం లో తాగునీటి సమస్య ఉందనీ, వచ్చేది ఎండ కాలం కాబట్టీ గ్రామాల్లో ప్రజలకూ త్రాగునీరు సమస్య లేకుండా చూడాలని. ప్రతి గ్రామాల్లో తాగునీటి కోసం ఎక్కడ కూడా ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిదంగా గ్రామాలలో వార్డులలో ప్రజలకూ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్, యస్.ఇ వెంకటేశ్వర్లు, ఇ.ఇ వంశి క్రిష్ణ, పాపారావు, డి.ఇ.ఇ సంపత్ కుమార్, అన్వర్, మరియు, కమిషనర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ జనవరి 25:** వనపర్తి మండలం కిష్టగిరి గ్రామానికి చెందిన పెద్దముక్కుల నరేష్ గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందాడు. నరేష్ ఆకస్మిక మృతి చెందడంతో ఆయన భార్యా పిల్లలు దిక్కులేని వారయ్యారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వనపర్తి పట్టణానికి చెందిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాములు జిల్లా యువజన నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందిస్తూ బుధవారం క్రిష్ణగిరి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సాయం అందజేసి మనోధైర్యం కల్పించారు. అలాగే పిల్లల చదువులకు మరింత సాయం చేస్తానని హామీ ఇచ్చారు.



# బాలికలకు అవకాశాలు కల్పిస్తే ఆత్మస్థైర్యంతో రాణిస్తారు

● అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 24:** బాలికల పరిరక్షణ అందరి బాధ్యత అని, బాలికలకు అవకాశాలు కల్పిస్తే ఆకాశమే హద్దుగా ఎదిగి ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణిస్తారని నాగర్ కర్నూలు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ క్రీడా మైదానంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి పడావో బేటీ బచావో కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కస్తూరిబా బాలికల విద్యాలయాల విద్యార్థినిలకు క్రీడా పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికా సంరక్షణతో పాటు సాధికారిత కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. భ్రూణ హత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని వ్యతిరేకించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలబాలికల మధ్య తేడాలు చూపవద్దన్నారు. చిన్నతనం నుంచే బాలికలకు అవకాశాలు కల్పించినపుడే సమాజంలో మార్పు సాధ్యం అవుతుందన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వ పరంగా చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో మంచి వసతి నాణ్యమైన భోజనం మెరుగైన విద్యా లభిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలోకి రావాలని



ఆయన ఆకాంక్షించారు.కబడ్డీ కోకో అథ్లెటిక్ టెన్ని కోర్ట్ క్రీడల్లో ప్రథమ బహుమతి సాధించిన తాడూర్, లింగాల, పెద్దకొత్తపల్లి, ఉప్పునుంతల కేజీబీవీల విద్యార్థినిలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష గణాంకాధికారి మధుసూదన్ రెడ్డి, కేజీబీవీ ల పర్యవేక్షణ అధికారి సూర్య చైతన్య, వీ హబ్ ఉమెన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ శ్వేత, జిల్లా క్రీడాల అధికారి సీతారాం, డిసిపిఓ చైర్మన్ లక్ష్మణ్ రావు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పాండు కేజీబీవీల ప్రత్యేక అధికారులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ డైలీ వైస్ వర్కర్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ





**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 24**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఏ టి డి ఓ ఆఫీసులో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలు మరియు కాలేజీ హాస్టల్ డైలీ వైస్ వర్కర్లలు యూనియన్ నాగర్ కర్నూలు జిల్లా కమిటీ అధ్యక్షులు మద్దెల సురేందర్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను నాగర్ కర్నూలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి చేతుల పైన ఆవిష్కరించడం జరిగినది. మరియు యూనియన్ నాయకులు గిరిజన అభివృద్ధి అధికారి గారికి ఈ సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగినది అవి ఏంటి అంటే వారికి ఉన్న పెండింగ్ జీతాలు మరియు అదే విధంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గజిట్ ప్రకారం పెరిగిన జీతాలను మరియు హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలలో ఇది హాస్టల్ లో పనిచేస్తున్న దినసరి కూలీలకు డిటిడిఓ ల ద్వారా గుర్తింపు కార్డులో ఇస్తే అదే విధముగా తపాల శాఖ ఇస్తున్న భీమను డి టి డి ఓ ద్వారా భీమా చేయించవలసిందిగా డి టి డి ఓ గారిని కోరడం జరిగినది అదేవిధంగా ప్రతి ఒక్కరికి రెండు జతల యూనిఫామ్ కూడా ఇవ్వవలసిందిగా కోరడమైనది. ఏ దేశం పై గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ మీ సమస్యను పై అధికారుల ద్వారా తెలుసుకొని పరిష్కారం చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ డి తిరుపతయ్య, జిహెచ్ఎం ఉమాదేవి, హెచ్ఎం కే చంద్రశేఖర్ , ఏం లింగస్వామి నాలుగో తరగతి ఉద్యోగస్తులు గౌరవ సలహాదారులు ఎల్లమ్మ, లింగమ్మ, పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ భరత్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, రాంజీ నాయక్, అలివేల, ఎల్లమ్మ, సంఘ సభ్యులు ఖాజాబీ, లక్ష్మి, సుజాత, కాశయ్య, సుజాత ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి

● ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 25:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే 8,9,10 తరగతుల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిలో ఉన్న రక్తహీనతను గుర్తించి, శరీరంలో హిమగ్లోబిన్ శాతంను పెంపొందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. %=దీూఖ% ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన "ఎనిమియా ముక్తు తెలంగాణ" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వం విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్య ప్రగతి పై ప్రత్యేక దృష్టి సాధించిందని విద్యార్థులకు అందించే ఆహారం పౌష్టికంగా అందిస్తే ప్రతి ఒక్క విద్యార్థిలో ఉన్న హిమాగ్లోబిన్ శాతం పెరిగి రక్తహీనత ఉండదని ఆయన అన్నారు.ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉపాధ్యాయులు పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఉన్న విద్యార్థుల రక్త పరీక్షలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో %=దీూఖ% వైద్యులు రఘు, స్వప్న, %ూచీవీ% లక్ష్మి, శ్రీవిద్య, పాఠశాల ప్రత్యేక అధికారి లోహిత రెడ్డి, %+జణూ% సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5, 6న బీ.సీ ల చలో ఢిల్లీ

● బీ.సీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 24:** ఫిబ్రవరి 5,6 తేదీలలో ఢిల్లీ లో జరిగే పార్లమెంటు ముట్టడికి బీ.సీ లందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని మిర్యాలగూడలో బీ.సీ యువజన సంఘం సమావేశంలో బీ.సీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ భారతదేశ జనాభాలో అత్యధికంగా ఉన్న బీ.సీ లకు జనాభా కి దగ్గట్లుగా రిజర్వేషన్ లేకపోవడం వలన బీ.సీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడిచినప్పటికీ కూడా బీ.సీ ల బ్రతుకులు ఏమాత్రం మారలేదు. బీ.సీ కుల గణన చేయాలి అని చెప్పేసి గత ఎంతో కాలంగా ఉద్యమం చేస్తున్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం కేంద్రంలో బీ.సీ లకు ప్రత్యేక మంత్రుత్వ శాఖను ఏర్పాటు చెయ్యాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా. వ్యవహరిస్తుంది కేంద్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి బీ.సీ ల డిమాండ్లకు సానుకూలంగా స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి బీ.సీ లందరూ సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీను, చిలకల మురళి యాదవ్, రాయించు నరసింహ, పగిళ్ల అనిల్, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి హమాలీలు



**నేటి ఫోకస్ న్యూస్ బుగ్గబావిగూడెం జనవరి 24 :** తోటి హమాలి సభ్యుడు 1వ బ్యాచ్ పుట్ట జానయ్య అనివార్య కారణాలవల్ల మృతి చెందడంతో తోటి హమాలీలు కటుంబ సభ్యులను కలిసి వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ లక్ష్మి నరసింహ గోదాం హమాలి తరుపున 30,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సహాయ కార్యక్రమంలో వంటెపాక లక్ష్మయ్య, రావుల వెంకన్న, గోగు వెంకన్న, నల్లగంతుల రాములు, గుండెబోయిన సైదులు, కొల్లు కృష్ణ, దేశ బోయిన సైదులు, గోలి గిరి, పోలగాని నాగరాజు, లోడంగి రాజులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రంగాపూర్ అజ్రత్ నిరంజన్ దర్గా ఉత్సవాలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 24:**



అచ్చంపేట మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో వెలిసిన అజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుండి సహ కుటుంబ సమేతంగా దర్గా కు చేరుకొని స్వామివారికి ప్రత్యేకంగా నైవేద్యంతో సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. మరి కొంతమంది స్వామి వారి దగ్గర పొట్టేళ్లను కోసి కందూర చేసి స్వామివారికి పాతేహాలు సమర్పించుకుంటున్నారు. బుధవారం భక్తుల తాకిడి కొనసాగిందని ఆలయ కమిటీ నిర్వాహకులు రఫీ తెలిపారు.

# జైహనుమాన్ ఆంజనేయుడిగా రానా ?

టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్' భారీ విజయంతో సీక్వెల్‌గా జై హనుమాన్ ప్రకటించారు. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రూ.200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్'కు సీక్వెల్‌గా రానున్న 'జై హనుమాన్ కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమయిపోయిందని ప్రశాంత్ వర్మ వెల్లడించాడు. దీంతో ప్రేక్షకులంతా సెకండ్ పార్ట్ 'జై హనుమాన్' కోసం ఎంతో క్యూరియాసిటీతో ఎదురు చూస్తున్నారు. కాగా ఈ సినిమాలో హనుమంతుడిగా ఎవరు కనిపించబోతున్నారనేది అందరిలో ఆసక్తి నెలకొంది. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఇతడే అంటూ టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. రానా కూడా హనుమంతుడి రోల్‌లో బాగా సెట్ అవుతాడని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక దీనిపై అధికారిక ప్రకటన రాకపోగా.. దర్శకుడు ప్రశాంత్ వర్మ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఇక ఈ సినిమా 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# సోహెల్..బూట్ కట్ బాలరాజు



బిగ్ బాస్ ఫేమ్ సోహెల్ ఇప్పుడు వరస సినిమాలతో బిజీగా వున్నారు. ఇంతకు ముందు 'మిస్టర్ ప్రెగ్నెంట్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సోహెల్, ఆ సినిమాతో తన ప్రతిభని చూపించాడు. అటు క్రిటిక్స్, ఇటు ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారు. ఇప్పుడు 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు సోహెల్. ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ విడుదల వేడుకలో సోహెల్ బాగా ఎమోషనల్ అయ్యాడు. సినిమాలు, వెబ్ సిరీస్, రియాలిటీ షో, షార్ట్ ఫిలిం ఇలా ఏది చేసినా గుర్తింపు కోసం చేస్తాం, బతకడానికి చేస్తాం. 'నేను పరిశ్రమలో అడుగుపెట్టినప్పుడు ఓ షార్ట్ ఫిలిం లో నటించాను. తరువాత 'కొత్త బంగారు లోకం' సినిమాలో చిన్న పాత్ర చేసాను, ఆలా చేసుకుంటూ ఈరోజు ఈ స్థాయికి వచ్చాను', అని అన్నాడు సోహెల్. ఇలా తన గురించి చెపుతూ సంక్రాంతి పండగ నాడు ఒక హీరో కి ఫోన్ చేస్తే అతను ఫోన్ లిఫ్ట్ చేసాడు, 'నేను సోహెల్' అనగానే ఫోన్ పెట్టేసాడు అని చెప్పి బాధపడ్డాడు సోహెల్. వాళ్లంతా పెద్ద హీరోలు, కానీ వెంకటేష్ గారికి ఒక మెసేజ్ పెడితే వెంటనే నాకు అల్ ది బెస్ట్ చెప్తూ సమాధానం ఇచ్చారు, వాయిస్ మెసేజ్ కూడా పెట్టారు. నాకు చాలా ఆనందం వేసింది. అందరూ ఒకేలా వుండరు అని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, తనలాంటి వాళ్లు అడిగినప్పుడు ఒక మాట సాయం చేస్తే చాలు అని సోహెల్ బాధపడుతూ చెప్పాడు. ఈ సినిమాలో సోహెల్ పక్కన మేఘలేఖ కథానాయకురాలిగా నటిస్తోంది. ఇంకా ఇందులో ఇంద్రజ, అనన్య నగెళ్ల, సునీల్, ముక్కు అవినాష్, రోహిణి మున్నగువారు వున్నారు. శ్రీ కోనేటి దర్శకుడు ఈ సినిమాకి, కాగా ఈ సినిమాతో సోహెల్ నిర్మాతగా కూడా మారాడు. భీమ్స్ ఈ సినిమాకి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఫిబ్రవరి 2 న విడుదలవుతోంది.



## రష్మి జై శ్రీరామ్ పోస్ట్‌కు
# నెటిజన్ల విపరీత వ్యాఖ్యలు
### ఘాటుగా రిప్లై ఇచ్చిన అమ్మడు

టాలీవుడ్ నటి రష్మి గౌతమ్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా బుల్లితెరకు పరిచయమై ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతకుముందు సినిమాల్లో నటించినా ఈ భామకు పెద్దగా గుర్తింపురాలేదు. ఈ షో ద్వారా వచ్చిన క్రేజ్‌తో బిగ్ స్క్రీన్‌పై అప్పుడప్పుడు మెరుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. ఇదిలావుంటే రష్మి తాజాగా ఓ నెటిజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవంపై ఆనందం వ్యక్తం చేస్తూ రష్మి ఇటీవల ఒక పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్‌పై నెటిజన్ రిప్లయ్ ఇస్తూ.. కాషాయపు రంగు చీర కట్టి.. అన్నీ చెడ్డ పనులు చేస్తున్నావు. అంటూ కాస్త అసభ్య పదజాలం వాడాడు. దీంతో రష్మికి మండిపోయినట్టుంది. ఆ ట్వీట్‌కు రిప్లై ఇస్తూ గట్టిగా కౌంటర్లు వేసింది. నేనేమైనా బిల్లులు కట్టకుండా డబ్బులు ఎగ్గొట్టానా? లేదా నా తల్లిదండ్రుల్ని రోడ్డున వదిలేశానా? నా కుటుంబ బాధ్యతలు తీసుకోలేదా?.. ట్యాక్సులు కట్టలేదా?.. నేనేమైనా అసాంఘిక కార్యకలాపాలు, అకృత్యాలు చేశానా? ఎవరి దగ్గరైనా డబ్బులు లాగేసుకున్నానా? మీ దృష్టిలో అసభ్యకరమైన పనులంటే ఏమిటి? ఈ మధ్య కాలంలో ఇలాంటి మాటలు ఎక్కువగా వింటున్నా. పదే పదే ఈ పదంతో నన్ను టార్గెట్ చేస్తున్నారు.. నా వరకు దేవుడి అందరి వాడు. సనాతన ధర్మంలోని మంచి విషయం అదే అంటూ రష్మి గౌతమ్ గట్టి కౌంటర్ ఇచ్చింది.

# స్నేహితుల మధ్య నమ్రత పుట్టినోజు వేడుకలు

సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత శిరోద్కర్ తన పుట్టినరోజుని హైదరాబాదులో ఎంతో సంబరంగా జరుపుకున్నారు. మహేష్ బాబు జర్మనీలో ప్రత్యేక శిక్షణ కోసం వెళ్లారు, బహుశా నమ్రత పుట్టినరోజుని మహేష్ ఇలా మిస్ అవటం ఇదే మొదటి సారి ఏమో. అయితే నమ్రత తన స్నేహితులు చాలామందిని పిలిచారు, అందరూ హాజరయ్యారు. అలాగే తన కుటుంబ సభ్యులు కూడా చాలామంది హాజరయ్యారు. ఈసారి పుట్టినరోజు ఎంతో సంబరంగా, ఒక మంచి జ్ఞాపకంగా చేసుకున్నారు నమ్రత. మహేష్ బాబు సోదరీమణులు మంజుల, ప్రియదర్శిని, పద్మావతి తో పాటు రమేష్ బాబు భార్య కూడా నమ్రత పుట్టినరోజు సంబరాలకు హాజరైన వారిలో వున్నారు. ఇక తన పిల్లలు సితార, గౌతమ్ కూడా నమ్రత దగ్గరే వున్నారు. చాలామంది సెలెబ్రెటీలు హాజరయ్యారు. నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మణి వచ్చినవారిలో వున్నారు. అలాగే అల్లు అర్జున్ భార్య అల్లు స్నేహ రెడ్డి కూడా ఈ పుట్టినరోజుకి హాజరయ్యారు. ఇక పింకీ రెడ్డి, దీప్తి రెడ్డి, మంజుల రెడ్డి ఇలా చాలామంది నమ్రత పుట్టినరోజుకి హాజరైన వారిలో వున్నారు. సినీ నటి కీర్తి సురేష్ కూడా హాజరైనట్టుగా తెలుస్తోంది. అలాగే నమ్రత స్నేహితులు చాలామంది వచ్చి ఈ వేడుకని మరింత సంబరంగా ఉండేట్టు చేశారు. ఇప్పుడు ఈ ఫోటోలు సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వున్నాయి.





# డిఫరెంట్‌గా అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్

చిన్న చిన్న పాత్రలతో కమెడియన్ గా మొదలెట్టి ఇప్పుడు కథానాయకుడిగా కూడా సినిమాలు చేస్తున్న సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే నూతన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. దీనికి నూతన దర్శకుడు దుష్యంత్ కటికనేని దర్శకుడు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదలైంది, ఇందులో కామెడీ, చిన్న క్రైమ్, వూర్లో వుండే చిన్న చిన్న గొడవలు కలగలిపి ఒక కథగా మలిచినట్టుగా తెలుస్తోంది. సెలూన్ షాపు నడిపే సుహాస్ ఆ వూర్లో ఏమి జరిగినా అన్నిటిని తనమీదే వేసుకొని ఎలా చిక్కుల్లో పడ్డాడు, వాటినుంచి ఎలా బయటపడ్డాడు అనే ఇతివృత్తంగా ఈ ట్రైలర్ చూస్తుంటే కనపడుతోంది. ఇంతకు ముందు సుహాస్ 'కలర్ ఫోటో' అనే చిత్రంలో కథానాయకుడిగా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు, జాతీయ అవార్డు కూడా వచ్చింది ఆ సినిమాకి. ఆ తరువాత 'రైటర్ పద్మభూషణ్', 'మను చరిత్ర' అనే రెండు సినిమాలో నటించాడు. ఇప్పుడు ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తో ఫిబ్రవరి 2న వస్తున్నాడు. బన్నీవాస్, వెంకటేష్ మహా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు, నిర్మాత ధీరజ్ మొగిలినేని. సుహాస్ సరసన శివాని నగరం అనే అమ్మాయి కథానాయికగా చేస్తుండగా, గోపరాజు రమణ ఇంకో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. కొత్త నటులకి ఈ సినిమా ద్వారా అవకాశం కలిపించినట్టుగా కనపడుతోంది.